# శ్వాస, రక్తప్రసరణ వ్యవస్థలు

1. **జీవుల శ్వాసక్రియలో జరిగే ప్రధాన జీవ రసాయన చర్య?**

ఎ) జలవిశ్లేషణం బి) ఆక్సీకరణం

సి) ఉత్పతనం డి) సంశ్లేషణం

2. **కింది వేటిలో శ్వాసక్రియ జరగదు?**

1) బ్యాక్టీరియా2) వైరస్

3) మొక్కలు 4) జంతువులు

ఎ) 1, 2, 4 బి) 2, 3

సి) 1, 2, 3 డి) 2

3. **శ్వాసక్రియలో పాల్గొనే కణాంగం?**

ఎ) రైబోసోమ్ బి) మైటోకాంద్రియా

సి) లైసోసోమ్ డి) రిక్తిక

4. **జీవుల్లో శక్తి ఏ రూపంలో ఉత్పత్తవుతుంది?**

ఎ) డీఎన్ఏ బి) ఏటీపీ

సి) ఆర్ఎన్ఏ డి) ఎఫ్ఏడీ

5. **జీవుల్లో ఏటీపీని ఉత్పత్తి చేసే కణాంగాలు?**

1) కేంద్రకం 2) మైటోకాంద్రియా

3) క్లోరోప్లాస్ట్

ఎ) 1, 3 బి) 2 సి) 3 డి) 2, 3

6. **'మీసోసోమ్'ను కలిగి ఉండే సూక్ష్మజీవి?**

ఎ) బ్యాక్టీరియా బి)వైరస్

సి) ప్రోటోజోవా డి) శిలీంధ్రం

7. **కిణ్వణం అంటే?**

ఎ) జీర్ణక్రియ బి) శ్వాసక్రియ

సి) విసర్జన క్రియ డి) బి, సి

8. **మానవుడి శరీరంలో శ్వాసక్రియ జరిగే భాగం?**

ఎ) ఊపిరితిత్తులు బి) గుండె

సి) కాలేయం డి) అన్ని కణాల్లోనూ

9. **కింది వాటిలో శ్వాసక్రియలో నేరుగా ఆక్సీకరణం చెందే పదార్థం?**

ఎ) గ్లూకోస్ బి) ఫ్రక్టోస్

సి) రైబోస్ డి) పైవన్నీ

**10. శరీరంలో అత్యధికంగా ఆక్సిజన్‌ను వినియోగించుకునే అవయవం?**

ఎ) గుండె బి) మెదడు

సి) మూత్రపిండం డి) కాలేయం

**11. కింది వాటిలో చర్మం ద్వారా శ్వాసక్రియ జరపగలిగే జీవులు?**

ఎ) కప్ప బి) వానపాము

సి) జలగ డి) పైవన్నీ

**12. కింది వాటిలో శక్తి రూపం?**

1) సూర్యరశ్మి 2) గ్లూకోస్

3) ఏటీపీ

ఎ) 1, 2 బి) 1 సి) 1, 3 డి) 1, 2, 3

**13. ప్లూరా పొర ఏ అవయవంపై ఆవరించి ఉంటుంది?**

ఎ) గుండె బి) కాలేయం

సి) ఊపిరితిత్తులు డి) చర్మం

**14. ఊపిరితిత్తుల్లో ఉండే అతిచిన్న ప్రమాణాలు?**

ఎ) వాయుగోణులు బి) వృక్కాలు

సి) గ్లోమరులస్ డి) లంబికలు

**15. ఊపిరితిత్తులకు రక్తాన్ని సరఫరా చేసే రక్తనాళం?**

ఎ) కరోనరి ధమని

బి) పుపుస ధమని

సి) పుపుస సిర

డి) మహా ధమని

**16. శరీరంలో ఆక్సిజన్ ఏ రూపంలో సరఫరా అవుతుంది?**

ఎ) కార్బాక్సీహిమోగ్లోబిన్

బి) ఆక్సీహిమోగ్లోబిన్

సి) హిమోగ్లోబిన్

డి) ఫెర్రిక్ ఆక్సైడ్

**17. శరీరంలో ఆక్సిజన్ సరఫరాను అడ్డుకునే వాయువు?**

ఎ) $CO_2$ బి) $N_2$ సి) CO డి) $H_2$

**18. కింది వాటిలో అస్థిరమైన వాయువు?**

ఎ) CO బి) $N_2$ సి) $CO_2$ డి) $H_2$

**19. ఉబ్బస వ్యాధికి సంబంధించి కింది వాటిలో సరైంది?**

1) ఇది అనువంశికం

2) ఇది బ్యాక్టీరియా వల్ల కలుగుతుంది

3) అంటువ్యాధి కాదు

ఎ) 1 బి) 1, 2 సి) 1, 3 డి) 2, 3

**20. కింది వాటిలో ఉబ్బస వ్యాధి తీవ్రతను పెంచే కలుపు మొక్క?**

ఎ) పార్థీనియం బి) బహూనియా

సి) డెలొనిక్స్ డి) అనకార్డియం

**21. భారత మోటారు వాహనాల చట్టం (ఐఎంవీ యాక్ట్) ప్రకారం, ద్విచక్ర వాహనాల నుంచి విడుదలయ్యే వాయువులో కార్బన్ మోనాక్సైడ్ పరిమితి స్థాయి?**

ఎ) 0.3 పీపీఎం బి) 30 పీపీఎం

సి) 3.5 పీపీఎం డి) 35 పీపీఎం

**22. వీటిలో న్యుమోనియాను కలుగజేసే కారకం?**

ఎ) వైరస్ బి) బ్యాక్టీరియా

సి) ప్రోటోజోవా డి) శిలీంధ్రం

**23. కింది వాటిలో సరైంది?**

1) పెరుగు తయారీ అవాయు శ్వాసక్రియ ఫలితం

2) పెరుగులో లాక్టిక్ ఆమ్లం ఉంటుంది

3) పెరుగు బ్యాక్టీరియా వల్ల తయారవుతుంది

ఎ) 1 బి) 1, 3 సి) 2, 3 డి) 1, 2, 3

**24. మానవుడు ఒక నిమిషంలో పీల్చుకునే ఆక్సిజన్ పరిమాణం?**

ఎ) 1 లీ బి) 2 లీ సి) 1.5 లీ డి) 2.5 లీ

**25. కార్బన్ మోనాక్సైడ్ శరీరంలో వేటిని నాశనం చేస్తుంది?**

ఎ) చర్మ కణాలు బి) కాలేయం

సి) ఎర్రరక్త కణాలు డి) కండరాలు

**26. కింది వాటిలో అలర్జీ వల్ల కలిగే వ్యాధి?**

ఎ) న్యుమోనియా బి) క్షయ

సి) ఉబ్బసం డి) లెప్రసీ

**27. సిలికోసిస్ వ్యాధి ఏ అవయవానికి సంబం ధించినది?**

ఎ) ఊపిరితిత్తులు బి) గుండె

సి) కాలేయం డి) కండరాలు

28. కింది వాటిలో సరైంది?

ఎ) క్షయ – వైరస్

బి) ఫ్లూ జ్వరం – బ్యాక్టీరియా

సి) బ్రాంకైటిస్ – కాలుష్యం

డి) న్యుమోనియా – ప్రోటోజోవా

29. థ్రాంబోసిస్ అంటే?

ఎ) శ్వాస తీసుకోలేకపోవడం

బి) గుండెలో రంధ్రం ఏర్పడటం

సి) అజీర్ణం

డి) రక్తనాళాల్లో రక్తం గడ్డకట్టడం

30. కింది వాటిలో వర్ణరహిత రక్తం గల జీవులు?

ఎ) వానపాము బి) మొసలి

సి) కీటకాలు డి) పాము

31. రక్తనాళాల గురించి అధ్యయనం చేసే శాస్త్రం?

ఎ) కార్డియాలజీ బి) ఆంజియాలజీ

సి) మయాలజీ డి) ఆస్టియాలజీ

32. కింది వాటిలో జన్యులోపం వల్ల కలిగే వ్యాధి?

1) థాలసేమియా

2) సికిల్‌సెల్ ఎనీమియా

3) ఎనీమియా

ఎ) 1, 2 బి) 1, 3

సి) 2, 3 డి) 1, 2, 3

33. కింది వాటిలో జీవకరెన్సీగా పిలిచేది?

ఎ) డీఎన్ఏ బి) ఆర్ఎన్ఏ

సి) ఏటీపీ డి) హార్మోన్

34. కింది వాటిలో రక్తనాళాల్లో రక్తం గడ్డ కట్టకుండా చూసే పదార్థం?

ఎ) ప్రోథ్రాంబిన్ బి) ఫైబ్రినోజన్

సి) హెపారిన్ డి) హీమోలైసిన్

35. 'హెపారిన్'ను ఉత్పత్తి చేసే అవయవం?

ఎ) మెదడు బి) గుండె

సి) క్లోమం డి) కాలేయం

**36. వీటిలో అవాయు శ్వాసక్రియ ఫలితం?**

1) లాక్టిక్ ఆమ్లం 2) ఇథనాల్

3) గ్లూకోజ్

ఎ) 1, 3 బి) 2 సి) 1, 2 డి) 3

**37. 'అనాక్సియా' అంటే?**

ఎ) అవయవం పనిచేయలేకపోవడం

బి) అవయవానికి ఆక్సిజన్ అందకపోవడం

సి) అవయవానికి ఎక్కువ ఆక్సిజన్ అందడం

డి) అంధత్వం

**38. 'పేస్ మేకర్' ఏ అవయవానికి అమర్చుతారు?**

ఎ) గుండె బి) కాలేయం

సి) క్లోమం డి) కండరం

**39. 'ఎనీమియా' (రక్తహీనత)కు సంబంధించి కింది వాటిలో సరైంది?**

ఎ) ఎర్రరక్తకణాల సంఖ్య తగ్గిపోతుంది.

బి) ఐరన్ లోపం వల్ల కలుగుతుంది

సి) ఫోలిక్ ఆమ్లం లోపం వల్ల కలుగుతుంది

డి) పైవన్నీ

**40. వీటిలో రెండు గదుల గుండె ఉండే జీవి?**

ఎ) చేప బి) కప్ప సి) పాము డి) పక్షి

**41. క్షయ వ్యాధి ఏ అవయవాన్ని ప్రభావితం చేస్తుంది?**

ఎ) ఊపిరితిత్తులు బి) పేగు

సి) మూత్రపిండాలు డి) పైవన్నీ

**42. రక్తదానంలో రక్తాన్ని వేటి నుంచి సంగ్రహిస్తారు?**

ఎ) సిరలు బి) ధమనులు

సి) కండరాలు డి) చర్మం

**43. గ్రహీతకు రక్తాన్ని వేటి ద్వారా ఎక్కిస్తారు?**

ఎ) సిరలు బి) ధమనులు

సి) కండరాలు డి) చర్మం

**44. 'ల్యూకోపీనియా' అంటే?**

ఎ) ఎర్రరక్తకణాల సంఖ్య తక్కువ కావడం

బి) తెల్లరక్తకణాల సంఖ్య తక్కువ కావడం

సి) చర్మం రంగు తెల్లగా మారడం

డి) రంగులను చూడలేకపోవడం

45. 'ఎంఫిసిమా' కింది ఏ అవయవానికి సంబంధించిన వ్యాధి?

ఎ) గుండె  బి) కాలేయం

సి) ఊపిరితిత్తులు  డి) మూత్రపిండాలు

46. 'స్వైన్‌ఫ్లూ' ను కలిగించే వైరస్?

ఎ) $H_1N_2$  బి) $H_2N_3$

సి) $H_1N_5$  డి) $H_1N_1$

47. 'బర్డ్ ఫ్లూ' వ్యాధి ఏ పక్షులకు సంక్రమిస్తుంది?

ఎ) కోడి బి) కాకి  సి) నెమలి డి) పైవన్నీ

48. 'ఇన్‌ఫ్లూయెంజా' వ్యాధికి కారణం?

ఎ) బ్యాక్టీరియా  బి) వైరస్

సి) ప్రోటోజోవా  డి) శిలీంధ్రాలు

49. కింది వాటిలో అంటువ్యాధి కానిది?

ఎ) ఉబ్బసం  బి) బ్రాంకైటిస్

సి) సిలికోసిస్  డి) పైవన్నీ

50. ఏ వ్యాధికి వాక్సిన్ అభివృద్ధి చేయలేదు?

1) స్వైన్‌ఫ్లూ  2) ఎయిడ్స్

3) మలేరియా

ఎ) 1  బి) 1, 2  సి) 1, 3  డి) 2, 3

51. 'అథెరోమా' ఏ భాగానికి సంబంధించిన వ్యాధి?

ఎ) గుండె  బి) కాలేయం

సి) రక్తనాళాలు డి) క్లోమం

52. 'మయలోమా' అంటే?

ఎ) కండరాలు పనిచేయకపోవడం

బి) రక్త క్యాన్సర్

సి) ఎముకల క్యాన్సర్

డి) కంటిచూపు మందగించడం

53. రక్తం గడ్డకట్టడానికి తోడ్పడే మూలకం?

ఎ) ఐరన్ బి) కాల్షియం
సి) కోబాల్ట్ డి) మెగ్నీషియం

54. **గాయం తగిలిన చోట రక్తం గడ్డకట్టడానికి తోడ్పడే కణాలు?**
ఎ) ఎర్ర రక్తకణాలు బి) మానోసైట్‌లు సి) లింఫోసైట్‌లు డి) థ్రాంబోసైట్‌లు

55. **ప్రతిరక్షకాలను ఉత్పత్తి చేసే కణాలు?**
ఎ) లింఫోసైట్‌లు బి) మానోసైట్‌లు సి) న్యూట్రోఫిల్స్ డి)థ్రాంబోసైట్‌లు

56. **'ఎప్లాసియా' అంటే?**
ఎ) జీర్ణక్రియ మందగించడం బి) రక్తకణాలు ఉత్పత్తి కాకపోవడం
సి) కండరాలు పనిచేయకపోవడం డి) నిద్రలేమి

57. **ఎర్రరక్త కణాల జీవిత కాలం?**
ఎ) 90 రోజులు బి) 120 గంటలు సి) 120 రోజులు డి) 100 గంటలు

58. **కింది వాటిలో రక్తం ద్వారా సరఫరా అయ్యేవి?**
1) గ్లూకోజ్ 2) హార్మోన్‌లు 3) యూరియా 4) ఆక్సిజన్
ఎ) 1, 4 బి) 1, 2, 4
సి) 1, 3, 4 డి) 1, 2, 3, 4

59. **రక్తంలో ఉండాల్సిన గ్లూకోజ్ స్థాయి?**
ఎ) 80గ్రా – 120గ్రా / 100 మి.లీ.
బి) 80 మి.గ్రా – 120 మి.గ్రా / 100 మి.లీ.
సి) 80 మి.గ్రా – 120 మి.గ్రా / 1 మి.లీ.
డి) 80 మి.గ్రా – 120 మి.గ్రా / 1 లీటరు

**సమాధానాలు**

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | బి | 2 | డి | 3 | బి | 4 | బి | 5 | డి |
| 6 | ఎ | 7 | బి | 8 | డి | 9 | ఎ | 10 | బి |
| 11 | డి | 12 | డి | 13 | సి | 14 | ఎ | 15 | బి |
| 16 | బి | 17 | సి | 18 | ఎ | 19 | సి | 20 | ఎ |
| 21 | సి | 22 | బి | 23 | డి | 24 | సి | 25 | సి |
| 26 | సి | 27 | ఎ | 28 | సి | 29 | డి | 30 | సి |
| 31 | బి | 32 | ఎ | 33 | సి | 34 | సి | 35 | డి |
| 36 | సి | 37 | బి | 38 | ఎ | 39 | డి | 40 | ఎ |
| 41 | డి | 42 | బి | 43 | ఎ | 44 | బి | 45 | సి |
| 46 | సి | 47 | ఎ | 48 | బి | 49 | డి | 50 | డి |
| 51 | సి | 52 | బి | 53 | బి | 54 | డి | 55 | డి |
| 56 | బి | 57 | సి | 58 | డి | 59 | బి | | |